## సింహాద్రినాధుని దర్శించుకున్న రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు

**విశాలాంధ్ర-సింహాచలం :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారిని రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీ.వి. ఎన్. మాధవ్ బృందం దర్శించుకున్నారు. వీరికి ఇంచార్జ్ కార్యనిర్వహణాధికారి వి త్రినాధరావు పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. తొలుత వీరు కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని స్వామివారికి తమ తమ గోత్ర నామాలతో సంకల్పం చెప్పించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. ఇంచార్జ్ ఈఓ త్రినాధరావు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. దర్శనానంతరం మాధవ్ విలేఖరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాపై ఉంచిన నమ్మకాన్ని సింహాద్రి నాధుని సాక్షిగా నా ధర్మం నిర్వర్తిస్తామని అన్నారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

**విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బీచ్ రోడ్‌లోని పార్కు హోటల్ సమీపంలోని అల్లూరి విగ్రహం వద్ద, కలెక్టరేట్ వద్ద వేర్వేరు కార్యక్రమాలు చేపట్టగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరంధిర ప్రసాద్ రెండు చోట్ల అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, జీవీఎంసీ అదనపు కమిషనర్ రమణ మూర్తి, జెడ్పీ శివప్రసాద్, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, డీఆర్డీఏ, యూసీడీ పీడీలు లక్ష్మీపతి, సత్యవాణి, ఎల్డీఎం శ్రీనివాసరావు, నాబార్డు ఏజీఎం బసంత్ కుమార్ ఇతర అధికారులు మన్యం వీరుడికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు దేశానికి అందించిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. ఆయన పోరాట పటిమ, దేశభక్తి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన బాటలో అందరూ నడిచి ఉత్తమ సమాజ స్థాపనలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

**విశాఖ సిటీ :** అల్లూరి సీతారామరాజు 128వ జయంతి పురస్కరించుకొని ఈరోజు సీతమ్మధార జంక్షన్లో ఉన్న అల్లూరి విగ్రహానికి ఏఐటియుసి, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నివాళి అర్పించడం జరిగింది, ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు రవి అస్తమించని బ్రిటీ సామ్రాజ్యవాదానికి అడగడానికి ఆదివాసి హక్కులను హరిస్తున్న బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిగానడిపించారు, కానీ ఈ నాటి ప్రభుత్వాలు అల్లూరి వర్ధంతి నాడు జయంతి నాడు పూలమాలలు వేసి నివాళులర్పించడం తప్ప అల్లూరి ఆశయాలు సిద్ధాంతాలను అమలు చేయడంలో మాత్రం శూన్యం, స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటిన నేటికీ దేశంలో ఆకలి దరిద్రం దోపిడీ నిరుద్యోగం నిరక్షరాస్యత విలయతాండం చేస్తున్నాయని వాటి పరిష్కారం కోసం పాలకులు ఆలోచన చేయకుండా మతం కులం ప్రాంతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ ఓట్ల రాజకీయం వాడుతున్నారని అన్నారు. 11 సంవత్సరాల మోడీ పాలనలో ఒక్క ప్రభుత్వ రంగ పరిశ్రమ కూడా నెలకొల్పకుండా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కృతిమ నష్టాలు చూపించి కారు

చౌకగా ప్రైవేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని అందులో భాగంగానే ఆంధ్ర రాష్ట్ర వెన్నుముక అయినటువంటి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణకు పావులు కదిపారని. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజా సంక్షేమం కన్నా కార్పెట్ సంస్థలకు అంబానీ ఆదాని వంటి పెట్టుబడిదారులకు సేవలలో మునిగి తేలుతున్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా మార్చి భారత కార్మిక వర్గాన్ని బలిపీఠం ఎక్కిస్తున్నారని ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నం చేస్తూ భారతదేశ మనుగడికే ప్రమాదాన్ని తెచ్చి పెడుతున్నారని బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో 2026/మార్చి నాటికి నక్సలైట్ ఫ్రీ ఇండియా తెస్తాం అని, అడవి ప్రాంతంలో ఉండే విలువైన ఖనిజ వనరులను అదానీ వంటి పెట్టుబడిదారులకు కట్టబెడుతు, పెద్ద మొత్తంలో పర్యావరణ విధ్వాంసానికి బిజెపి పూనుకుంది,బాక్సైట్ వంటి వెలికితేతకు ఆమోదం ద్వారా అటవీ విధ్వంసానికి ప్రభుత్వాలు పూనుకున్నాయి అని అన్నారు. ఈ పరిస్థితుల్లో భారతదేశ కార్మికవర్గం ప్రజానీకం మరో స్వతంత్ర పోరాటం సాగించాడనికి సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జే.రామకృష్ణ, నాయకులు కోట సత్తిబాబు, సిపిఐ నాయకులు పడాల గోవింద్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎం మధు రెడ్డి, రావి అశోక్, బోరా రమణ తదితరులు పాల్గొన్నారు.

**మధురవాడ :** బ్రిటిష్ సైనికుల తుపాకీ తూటాలను విల్లంబులతో రెండు సంవత్సరాల పాటు గడగడ లాడించిన గొప్ప స్వాతంత్ర సమర యోధుడు అల్లూరి సీతారామరాజు ప్రజల హృదయాలలో చిరస్మరణీయునిగా నిలిచి వున్నారని

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు కొనియాడారు. శుక్రవారం అల్లూరి 128వ జయంతి సందర్భంగా మధురవాడ ఎ ఎస్ ఆర్ నగర్ లో గల అల్లూరి విగ్రహానికి సిపిఐ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అల్లూరి నిర్వహించిన గొప్ప విప్లవ పోరాటం భారత దేశ స్వాతంత్ర్య సాధనకు ప్రజనలను సమాయత్త పర్చటంలో అల్లూరి నిర్వహించిన మన్యం విప్లవం ఎంతగానో దోహద పడిందని, అటువంటి విప్లవ వీరుని జన్మస్థలమైన పాండ్రంకి లో అసంపూర్తిగా ఉన్న అల్లూరి స్మారక మ్యూజియంను కూటమి ప్రభుత్వం త్వరితగతిన పూర్తిచేసి భావి తరాలకు స్ఫూర్తిగా నిలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మధురవాడ ఏరియా సిపిఐ కార్యదర్శి వాండ్రాసి సత్యనారాయణ, నాయకులు బి కేశవయ్య, జి వేళంగినిరావు, జేమ్స్, అప్పలరాజు, త్రినాథ్, సతీష్, రమణ, అప్పలనాయుడు, మహేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

**తగరపువలస :** తగరపువలస జి.ఆర్ భవన్ సిపిఐ కార్యాలయంలో విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు కొండపు ఈశ్వరరావు అధ్యక్షతన జరిగాయి. కామ్రేడ్ ఈశ్వరరావు మాట్లాడుతూ గొప్ప దేశభక్తుడు గొప్ప జాతీయవాది చిన్నతనం నుండే పోరాట పట్నం అలవర్చుకుని గొప్ప దేశభక్తుడు బ్రిటిష్ పరిపాలకులు విధానాలు మీద సాయుధ పోరాటం నడిపిన గొప్ప వీరుడు మన్యం ప్రజలను చైతన్యం చేసి బ్రిటీష్ పాలకులకి సింహం స్వప్నం అల్లూరి సీతారామరాజు అని తెలియజేశారు భీమిలి ఏరియా సిపిఐ నాయకులు రాంబాబు గ మాట్లాడుతూ బ్రిటిష్

సామ్రాజ్యాన్ని గడగడలాడించిన గొప్ప వీరుడు సీతారామరాజును పట్టుకోడానికి అనేక కుట్రలు బ్రిటిష్ వారు చేసి చివరకు ఉదయాన్నే సంధ్యావందనం చేసినప్పుడు దొంగచోటుగా కాల్చి చంపారు అని తెలియజేసారు. సీనియర్ నాయకులు చిల్ల అప్పలసూరి మాట్లాడుతూ సీతారామరాజు మన రాష్ట్రంలోని మన విశాఖ జిల్లాలో పాండ్రంకి గ్రామంలో పుట్టడం మన అదృష్టం ఇలాంటి గొప్ప పోరాటయోధుడు మన దేశానికే గర్వకారణం అని తెలియజేశారు ఏరియా సహాయ కార్యదర్శి మోర అప్పలరాజు మాట్లాడుతూ 1897 జూలై 4న పాండ్రంకి గ్రామంలో అల్లూరు సీతారామరాజు గ జన్మించారు వారి తల్లిగారి ఊరైన పాండ్రం కిలో బాల్యమంతా గడిచినది ఆ తర్వాత తండ్రి ఊరైన బూరుగుపూడి తూర్పుగోదావరి జిల్లా విద్యాదేశము ప్రారంభించి డిగ్రీ వరకు కూడా సీతారామరాజు విద్య సాగింది తన బంధువుల ఇంటికి రంపచోడవరం వెళ్లి ఏజెన్సీ వెళ్లి అక్కడ జరుగుతున్న దారుణ మారణకాండలో చలించిపోయి మన్యం ప్రజలలో చైతన్యం నింపిన గొప్ప వీరుడు సీతారామరాజు బ్రిటిష్ పాలకులపై సాయుధ పోరాటం నడిపిన విప్లవ జ్యోతి అలాంటి మహనీయుడు ఈరోజ 128వ జయంతులు జరుపుకోవడం మన దేశానికి మన రాష్ట్రానికి మన జిల్లాకు మనందరికీ గర్వకారణం అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రామ్ పైడి వీర్రాజు తౌడు బాబు లక్ష్మణరావు సన్నిబాబు గోవిందు దుంప శ్రీను చిల్ల నరసింహులు మొదలగు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. మెయిన్ రోడ్డు సెంటర్లో సీతారామరాజు గ విగ్రహాన్ని జి ఆర్ భవన్ సెంటర్లో ప్రతిష్టించి సీతారామరాజు మార్గంగా పేరు ప్రతిపాదించామని జీవీఎంసీ వారు ఈ విషయాన్ని గమనించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేసారు.

## సామాన్యుల ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా సహకారం అందించాలి : బ్యాంకర్లకు కలెక్టర్ సూచన

**విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ :** సామాన్యులు, రైతుల ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకర్లు సహకారం అందించాలని, వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం సేవలను మరింత విస్తరించాలని, రుణ మంజూరు ప్రక్రియలో సరళతర విధానాలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ బ్యాంకుల ప్రతినిధులు, అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. స్వయం సహాయ సంఘాల సభ్యులకు అందించే రుణాలను సకాలంలో రెన్యువల్ చేయాలని, వారి పొదుపు ఖాతాలోని 50 శాతం సొమ్మును ఆటోమేటిక్ గా ఎఫ్.డి. చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు, ఎం.ఎస్.ఎం.ఈ. ఔత్సాహికులకు అండగా నిలవాలని సూచించారు. రుణ ప్రక్రియలో సరళతర విధానాలు అవలంబించాలని, దరఖాస్తుదారుకు వీలైనంత త్వరగా సమాధానం చెప్పాలని, పదేపదే బ్యాంకుల చుట్టూ తిప్పించుకోరాదని హితవు పలికారు. ఏదైనా సందర్భంలో దరఖాస్తును తిరస్కరిస్తే దానికి గల కారణాలను దరఖాస్తుదారుకు వివరించాలని సూచించారు. వ్యవసాయ, విద్యా సంబంధిత రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. పారిశ్రామిక ఔత్సాహికులకు, స్వయం ఉపాధి పొందే వారికి అన్ని విధాలుగా తోడ్పాటు అందించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో భాగంగా వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల గురించి సమీక్షించారు. లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని సూచించారు. నాబార్డు ద్వారా అందే ఆర్థిక సాయం, అమలయ్యే ప్రాజెక్టులు, గృహ రుణాల మంజూరు, బ్యాంకు లింకేజీ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి మార్గదర్శకాలు జారీ చేశారు.

**ఆర్థిక ప్రాయోజిత పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి...**

బ్యాంకింగు సేవలపై, సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, తగిన సహకారం అందించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయాధారిత పథకాలు, కిసాన్ క్రెడిట్ పథకం, పీఎం స్వానిధి, పీఎంఈజీపీ, స్టాండ్ అప్ ఇండియా, నేషనల్ అర్బన్, రూరల్ లైవ్లీహుడ్ మిషన్, బీసీ, ఎస్సీ, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అందే రుణ పథకాలు, అగ్రికల్చర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్, అగ్రి క్లినిక్ - అగ్రి బిజినెస్ సెంటర్ల ఆవశ్యతపై సంబంధిత లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, ఆర్థిక ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పీఎం సూర్యఘర్ పథకానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని నిర్దేశించారు. డిపాజిట్ల సేకరణపైనే కాకుండా, రుణ మంజూరు ప్రక్రియపై కూడా బ్యాంకులు దృష్టి సారించాలని కలెక్టర్ హితవు పలికారు. ఆగస్టు 15వ తేదీ లోగా కిసాన్ క్రెడిట్ పథకం, మత్స్యకార సేవలో పథకాల కార్డుల జారీకి సంబంధించిన ప్రక్రియలను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ సత్తిబాబు, యూసీడీ పీడీ సత్యవాణి, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, నాబార్డు ఏజీఎం బసంత్ కుమార్, మత్స్యశాఖ, పశు సంవర్ధక, వ్యవసాయ శాఖ జేడీలు లక్ష్మణరావు, కరుణాకరరావు, అప్పలస్వామి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో ఆదరణ

తూర్పు ఎమ్మెల్యే
వెలగపూడి రామకృష్ణబాబు

**విశాలాంధ్ర-విశాఖ సిటీ :** కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో ఎంతో ఆదరణ లభిస్తోందని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. నియోజకవర్గంలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం ఆయన నియోజక వర్గంలోని నాయకులతో కలిసి 15 వార్డులో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి సంక్షేమ, అభివృద్ధి పాలన పట్ల విశాఖ తూర్పు నియోజకవర్గ ప్రజల్లో విశ్వాసవాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఎన్నికల ముందు తాము ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే చాలా వరకు సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని, మిగిలినవి కూడా అతి త్వరలో పూర్తిగా అమలు చేస్తా మన్నారు. సోషల్ ఇంజనీరింగ్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యధిక ప్రాధాన్యత ఇస్తారని, సమాజంలోని అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమం సమర్ధవంతంగా అందించడమే అతని లక్ష్య మన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడె వెంకట పట్టాభిరామ్ మాట్లాడుతూ సుపరిపాలనకు కూటమి ప్రభుత్వం పెట్టింది పేరని, ముందు ముందు ఇంకా అభివృద్ధి, సంక్షేమం మరింత విస్తృతంగా చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ

చిరంజీవి రావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్, 17వ వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజు, వార్డు టీడీపీ అధ్యక్షుడు కాళ్ళ శంకర్, నెక్కంటి సత్తిబాబు, టీడీపీ సీనియర్ నాయకుడు బైరెడ్డి పోతన రెడ్డి, బైరెడ్డి గోవింద రెడ్డి, చిన్నపిల్లి నరేంద్ర రెడ్డి, గోపి, తారక్, కాకి శివ, వాసు, ఆనంద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం :** బ్రిటిష్ వారిని గడగడలాడించిన మన్యం వీరుడు శ్రీ సీతారామరాజు 128వ జయంతి ఉత్సవాలు అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. అల్లూరి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గురజాడ సాంస్కృతి వేదిక నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులైన అల్లూరి విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్ సిహెచ్ నర్సింగరావు, నేషనల్ బాక్సింగ్ ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ రవిరాజు, మన్యం ధీరుడు సినీ నిర్మాత ఆర్.వి.వి.సత్యనారాయణ, కన్సర్న్ ట్రస్ట్ చైర్మన్ పీకే జోస్‌తోపాటు, అల్లూరి విజ్ఞాన కేంద్రం కోశాధికారి పద్మనాభరాజు కార్యక్రమాలు ఇన్చార్జి జి.ఎస్ రాజేశ్వరరావులు కూడా పాల్గొన్నారు. ముందుగా అల్లూరి చిత్రపటానికి ముఖ్య అతిథులంతా కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. తొలుత అల్లూరి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల బాధ్యులు రాజేశ్వరరావు మాట్లాడుతూ అల్లూరి జయంతి సందర్భంగా నగరంలోని 45 స్కూళ్లలో వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు ఇచ్చామని, ఇందులో సుమారు 1500 మంది వరకూ విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్ నరసింగరావు, ముఖ్య అతిథి రవిరాజు, కన్సర్న్ ట్రస్ట్ చైర్మన్ పి.కె.జోస్ అల్లూరి గొప్పతనాన్ని కొనియాడారు. 'మన్యం ధీరుడు' సినీ నిర్మాత ఆర్.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ కొంతమంది ఏదో ఒక కారణంతో జన్మిస్తారని అటువంటివారిని కారణ జన్ములంటారని, అల్లూరి, భగత్‌సింగ్, గాంధీ, నేతాజీలు వంటి వారు ఆ కోవకు చెందుతారని తెలిపారు. విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కోశాధికారి పద్మనాభ రాజు అల్లూరి గురించి మాట్లాడిన అనంతరం గురజాడ సాంస్కృతిక వేదిక కార్యదర్శి దండు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకోసం గత 20 రోజులుగా నగరంలోని కళా బృందాలను, కళాకారులను, రచయితలను, కవులను భాగస్వాములు చేసే ఒక మంచి ప్రయత్నం చేశామని ఈరోజు దాదాపు 265 మంది కళాకారులకుపైగా ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తగరపువలసకు చెందిన హరిణి కూచిపూడి అకాడమీకి చెందిన నృత్య ప్రదర్శన ఆహూతులను అలరించింది. గురజాడ సాంస్కృతిక వేదిక కోశాధికారి ఆర్ ఎస్ ఆర్ మూర్తి ఆహ్వానం పలికిన ఈ కార్యక్రమానికి గురజాడ వేదిక అధ్యక్షులు పివి రమణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులను మెమెంటోలు శాలువాలతో సత్కరించారు.

## 9న ఆటోల బంద్ జయప్రదం చేయండి

**ఆటో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పడాల గోవింద్**

**విశాలాంధ్ర-విశాఖ :** 9న జరిగే ఆటో డ్రైవర్ల బంద్ విజయవంతం చేయాలని ఆటో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పడాల గోవింద్ కోరారు. ఎం.ఎం.టి.సి. కాలనీ వుడా అపార్ట్ మెంట్ శ్రీ షిరిడీ సాయి ఆటో స్టాండ్ ఆటో డ్రైవర్లు జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. జీవో 21, 31 లను రద్దు చేయాలన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో డ్రైవర్లకు జీవనోపాధి దెబ్బతీసే రాపిడ్, ఓలా, ఊబర్, ప్రైవేట్, ఆన్ లైన్ యాప్ లను రద్దుచేసి డ్రైవర్ల జీవన ప్రమాణాలకు మెరుగుపరిచే ప్రభుత్వ యాప్ లను అమలు చేయాలని కోరారు. ఫిట్ నెస్ సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్సుల టెస్టుల సర్వీసులను ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చే ప్రతిపాదన ఆపి ప్రభుత్వమే నడపాలని అన్నారు. పెట్రోల్, డీజిల్ లను జీఎస్టీ పరిధిలోకి తేవాలన్నారు. విశాఖ నగరంలో ఆటో డ్రైవర్లకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, ఆటో డ్రైవర్ల పై పోలీసు ఆర్టీవో అధికారులు పెడుతున్న అక్రమ కేసులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న వాహన మిత్ర పథకాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఎన్. మధురెడ్డి, యూనియన్ నాయకులు అవనాపు శ్రీను, ముత్యాల నాయుడు, హరి, రమణ, సత్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## గ్రూప్-2, గ్రేడ్-2 ఉద్యోగులకు నేడు సీపీటీ పరీక్ష

**విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ :** ఇటీవల వివిధ నోటిఫికేషన్ల ద్వారా నియమితులైన ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులోని గ్రేడ్-2 ఉద్యోగులకు, గ్రూప్ -2 ద్వారా ఎంపికైన ఉద్యోగులకు శనివారం మూడు సెక్షన్లలో సీపీటీ (కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్టు) పరీక్ష జరుగుతుందని, ఈ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ ఆదేశించారు. ఎగ్జామ్ సెక్షన్, లైజనింగ్ అధికారులతో శుక్రవారం ఉదయం తన ఛాంబర్లో సమీక్షించిన ఆయన వివిధ అంశాలపై సూచనలు చేశారు. మొదటి సెక్షన్ పరీక్ష ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు, రెండో సెక్షన్ 1.00 నుంచి 2.00 గంటల వరకు, మూడోది 4.30 నుంచి 5.30 గంటల వరకు ఉంటుందని వివరించారు. గాజువాకలోని ఎస్.ఎస్. సొల్యూషన్స్ కేంద్రంలో జరిగే పరీక్షకు 186 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. కావున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, గుర్తింపు కలిగిన ధృవీకరణ కార్డు తీసుకురావాలని చెప్పారు. ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని హితవు పలికారు. ఎగ్జామ్ సెక్షన్ సూపరింటెండెంట్ శ్యామ్ ప్రసాద్, లైజనింగ్ అధికారి సూర్యకళ, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## జివిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 16 వినతులు

**జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు**

**విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 16 వినతులు ప్రజల నుండి వచ్చాయని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానరు ఎ.ప్రభాకారరావు తెలిపారు. శుక్రవారం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చీఫ్ సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 16 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 1వ జోన్‌కు 01, 2వ జోన్‌కు 02, 3వ జోన్‌కు 07, 4వ జోన్ కు 01, 5వ జోన్ కు 01, 6వ జోన్ కు 03, 8వ జోన్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

## పదేళ్ల బాలికపై అత్యాచారయత్నం... నిందితుడు అరెస్టు

**విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం :** రోజురోజుకు అత్యాచార సంఘటనలు మహిళల్ని మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. అభం శుభం తెలియని ఓ బాలికపై ఓ యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. నిందితుడు రణస్థలం ప్రాంతానికి చెందిన పిన్నింటి చంద్రశేఖర్ (26) సిగ్గీ డెలివరీ బాయ్ గా పనిచేస్తున్నాడు. రేసపువానిపాలెం వినాయక నగర్ వద్ద నివాసం ఉంటున్నాడు, తన ఇంటి కింద నివసిస్తున్న ఏడో తరగతి చదువుతున్న బాలికను తన గదికి రప్పించి బలవంతంగా హత్యాచారం చేసేందుకు ప్రయత్నించాడు. బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న 3వ పట్టణ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు.

## గిరిప్రదక్షిణ ఏర్పాట్లను పరిశీలించిన ఈఓ

**విశాలాంధ్ర-సింహాచలం :** శ్రీ వరహా లక్ష్మీ నరసింహ స్వామి వారి జూలై 9 వ తేదీన జరగబోయే గిరి ప్రదక్షణ సందర్భంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లపై ఆలయ కార్య నిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆధ్వర్యంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి రమణమూర్తి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ రమణ,రాంబాబు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డివిఎస్ రామరాజు ఇంజనీరింగ్ సిబ్బందితో కలసి కొండపైన గిరి ప్రదక్షణ సందర్భంగా భక్తుల దర్శనములు త్వరితగతిన జరిగే విధంగా సౌకర్యవంతమైన క్యూలైన్లు స్వామివారి ఆలయం జరిగే కార్యక్రమాలు మరియు విద్యుత్ దీపాలంకరణ, భక్తులకు మంచినీటి సరఫరా, సీసీ కెమెరాలు ఏర్పాటులు, బార్కేడింగ్ మరియు క్యూలైన్లు ఏర్పాటు, ముఖ్యంగా కొండపైన కొండ క్రింద ట్రాఫిక్ నియంత్రణ పోలీస్ బందోబస్తు క్యూ లైన్ల నిర్వహణ అన్న ప్రసాద విభాగం ద్వారా భక్తులకు ఫలహారాలు ఏర్పాట్లు,, పారిశుధ్య నిర్వహణ, వివిధ అంశాలపై చర్చించి పరిశీలించారు.

## కంచరపాలెం సిఐగా కవిటి రవికుమార్

**విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం :** కంచరపాలెం లా అండ్ ఆర్డర్ సిఐగా కవిటి రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు స్టేషన్ లో పలువురు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు. 2009 బ్యాచ్ కు చెందిన రవికుమార్ విజయనగరం, గరివిడి, సీతానగరం, కొత్తవలస, ఎస్ కోట, జీ ఆర్ పి ఎఫ్ లో ఎస్ ఐ గా విధులు నిర్వహించారు. అనంతరం 2021 లో సిఐ గ పదోన్నతి పొందిన ఆయన విశాఖ సిటీ స్పెషల్ బ్రాంచ్, రాజం టౌన్, పార్వతిపురం సర్కిల్, ఎస్ కోట సర్కిల్ లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం సిసి ఎస్ లో వీధిలో నిర్వహిస్తున్న ఆయన ఇటీవలే కంచరపాలెం ఇంచార్జ్ సిఐ గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సిపీ ఆదేశాల మేరకు కంచరపాలెం లా అండ్ ఆర్డర్ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం కంచరపాలెం సిఐగా విధులు నిర్వహించిన చంద్రశేఖర్ సిసి ఎస్ -వి1కి బదిలీపై వెళ్లారు. సిఐ రవికుమార్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్ కేసుల పరిష్కారంపై దృష్టి సారించారని సిబ్బందికి సూచించారు.

## భీమునిపట్నం ఉప తపాలా కార్యాలయం చిరునామా మార్పు

**విశాలాంధ్ర-తగరపువలస :** భీమునిపట్నం సబ్ పోస్ట్ ఆఫీస్‌ను పెద్దబజార్ వద్ద నుండి చిన్నబజార్ పాత సినిమా హాలు ఎదురుగా ఎస్బిఐ ఎటిఎం & మీసేవ కేంద్రాలు వున్న వాణిజ్య సముదాయ భవనంలోనికి మార్చారు. భీమునిపట్నం ప్రాంత ప్రజలు మరియు పోస్ట్ ఆఫీసు ఖాతాదారులు తపాలా సేవలు వినియోగించు కోవలసినదిగా సబ్ పోస్ట్ మాస్టర్ శ్రీ బోని చంద్ర శేఖర్ తెలియజేశారు.

## ప్రేమ సమాజం నూతన కార్యవర్గం సభ్యుల ప్రమాణస్వీకారం

**విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ :** విశాఖపట్నం డాబా గార్డెన్ ప్రేమ సమాజం కార్యవర్గ సభ్యులుగా నియమితులైన కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు వైయస్ జగన్నాథరావు(జగన్), శరగడం సత్యనారాయణ ప్రమాణస్వీకారం చేసారు. డాబాగార్డెన్స్‌లోని ప్రేమసమాజం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా నూతన కార్యవర్గాన్ని సత్కరించారు. సమాజం ప్రెసిడెంట్ బుద్ధ శివాజీ, సెక్రటరీ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రేమ సమాజం అభివృద్ధికి నూతన సభ్యులు కృషి చేయాలని కోరారు. వైయస్ జగన్నాథరావు మాట్లాడుతూ సమాజానికి చెందిన ఆస్తుల పరిరక్షణ, ఆర్థిక వనరులు సమకూర్చడం కోసం తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు.నూతన కార్యవర్గాన్ని సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు 128వ జయంతి

**విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం :** రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడ గడలాడించిన యువ కిశోరం, క్షత్రియ తేజం విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం క్షత్రియ సంక్షేమ సమితి, ఆధ్వర్యంలో సీతమ్మధార జంక్షన్‌లో ఉన్న సీతారామ రాజు విగ్రహానికి, బీచ్ రోడ్‌లో ఉన్న సీతారామ రాజు విగ్రహానికి పూల మాలలు వేసి అయన గొప్పతనాన్ని స్మరించుకుని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు గొల్ల బాబురావు, క్షత్రియ సంక్షేమ సమితి చైర్మన్, సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సులర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు, వైసీపీ జిల్లా అధ్యక్షులు కె కె రాజు, 14 వ వార్డ్ కార్పొరేటర్ కె అనిల్ కుమార్ రాజు, మాజీ కార్పొరేటర్ జీవి రవి రాజు, క్షత్రియ సంక్షేమ సమితి కార్యదర్శి ఆర్.వి.గణపతి రాజు, వైస్ ప్రెసిడెంట్ యస్ యస్ యన్ రాజు, ట్రెజరర్ జి. మనోహర్ జాయింట్ సెక్రటరీ కె.వి.బి.యస్ నాగరాజు, ఇతర కమిటీ సభ్యులు, డైరెక్టర్లు పి.మురళి మహేశ్వర రాజు, కె.కృష్ణంరాజు, జి.వి.వి.హరివర్మ, యన్ .శ్రీనివాసరాజు, మాజీ చైర్మన్ ఎం ఆర్ కే రాజు ఇతర క్షత్రియ పెద్దలు, యూత్ సభ్యులు భారీగా పాల్గొన్నారు. విశాఖపట్నం క్షత్రియ యూత్ విభాగం ఆధ్వర్యంలో విప్లవ జ్యోతి అల్లూరి సీతారామ రాజు జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేసారు. ఈ శిబిరం తో పాటుగా ఈ సంవత్సరం ఉచిత కంటి పరీక్షల శిబిరం కూడా ఏర్పాటు చేసారు. 'విజన్ ట్రీ' హాస్పిటల్ నుండి డా. మధు , డా. శాంతి , వారి స్టాఫ్ టీం కలిసి వచ్చి ఈ శిబిరం నిర్వహించారు. ఈ రెండు కార్యక్రమాలు యూత్ వింగ్ వారు ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించారు. యూత్ వింగ్ ప్రెసిడెంట్ జి పృధ్వి రాజు , సెక్రటరీ జీ శ్రవణ్ కుమార్ , ట్రెజరర్ వీ అవినై కుమార్ రాజు , సీతారామ రాజు , కే. సంతోష్ వర్మ , కే ఆర్ కె రాజు ,కె యస్ రామ రాజు , ఎం కిషోర్ వర్మ , యస్ కే ప్రవీణ్ వర్మ , డి చేతన్ వర్మ ఇతర యూత్ సభ్యులు, ఇతర క్షత్రియ పెద్దలు మహిళా సభ్యులు పాల్గొన్నారు. ఈ రోజు బ్లడ్ డొనేషన్ క్యాంపు లో 250 మంది మెంబర్స్ పాల్గొని 150 యూనిట్స్ బ్లడ్ డొనేట్ చేయడం జరిగినది, కలెక్ట్ చేసిన ఈ బ్లడ్ రోటరీ క్లబ్ కు అందజేయడం జరుగుతుంది. 100 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. బ్లడ్ డొనేట్ చేసిన సభ్యులందరికి, కంటి పరీక్షలు చేసిన డాక్టర్స్ కు క్షత్రియ యూత్ వింగ్ వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

**విశాఖ :** అల్లూరి స్ఫూర్తితో కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించాలని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఎం.మన్మథరావు, సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీఎన్ క్షేత్రపాల్ అన్నారు. పూర్ణా మార్కెట్ అల్లూరి విగ్రహం వద్ద ముఠా కార్మికుల ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 128వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అసంఘటిత రంగ కార్మికులు జులై 9న సార్వత్రిక సమ్మెకు సిద్ధమవుతున్నారని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూలంగా విధానాల అనుసరిస్తూ కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలును రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. వీటిని తిప్పి కొట్టాలని, అందుకే ఈ సార్వత్రిక సమ్మె జరుగుతుందని తెలిపారు. ముఠా కార్మికులను ప్రభుత్వాలు గుర్తించకుండా నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నాయని విమర్శించారు. వీరికి ఒక సమగ్రమైన చట్టాన్ని రూపొందించాలని, తద్వారా పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పని దినం స్థానంలో 10 గంటల పని దినాన్ని అమలు చేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. ఈ విధానాలను తిప్పికొట్టాలన్నారు. ఈ సందర్భంగా సమ్మె పోస్టర్ ని ఆవిష్కరించారు.

**విశాఖ :** ప్రభుత్వం రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం అమ్మేస్తున్నదని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు విమర్శించారు. అల్లూరి సీతారామరాజు 128 వ జయంతిని పురస్కరించుకుని వుడా పార్కు వద్ద అల్లూరి విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకీ దేశంలో నిరుద్యోగ సమస్యతో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్ మెంట్ గ్యారెంటీ యాక్ట్ ను అమలు చేయాలని కోరారు. దీని ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకుంటామన్నారు. అలాగే గడ్డిపరకను గడ్డపారగా మలచి ఆదివాసి హక్కులను హరిస్తున్న బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా గిరిజనులను అల్లూరి ఏ మకతాటిగా నడిపించారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను నిర్మూలిస్తామని చెబుతోందన్నారు. అటవీ ప్రాంతంలో విలువైన ఖనిజ వనరులను అదానీ వంటి కార్పొరేట్లకు దోచిపెడుతూ పెద్ద ఎత్తున పర్యావరణ విధ్వంసానికి బిజెపి పూనుకుందని చెప్పారు. బాక్సైట్ వెలికితీతకు ఆమోదం తెలపడం ద్వారా అటవీ విధ్వంసానికి ప్రభుత్వాలు సహకరిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.శేఖర్, కార్యవర్గ సభ్యులు గ్రేస్ ప్రకాష్, అభి, సూర్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా కలెక్టరేట్ మీటింగు హాలులో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జిల్లా

కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్ పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి బి.హెచ్. భవానీ శంకర్, కలెక్టరేట్ ఏవో ఈశ్వరరావు, ఎల్డీఎం, డీఆర్డీఏ, యూసిడీ పీడీలు

**మల్కాపురం :** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి పారిశ్రామిక్ ప్రాంతం పరిధి 62వ వార్డు అల్లూరి సీతారామరాజు కాలనీలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పశ్చిమ నియోజకవర్గం కార్యదర్శి కాంద్రేగుల అత్యాంజనేయ పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భరతమాత ఆయన చేసిన సేవలు మరువలేనిది స్వాతంత్ర సమర యోధుడు మన్యం వీరుడు అల్లూరి అల్లూరి ఆశయ సాధనకు పోరాడుదామని పిలుపునిచ్చారు బ్రిటిష్ వారిని అదరగొట్టిన మన్యం వీరుడు అల్లూరి అల్లూరి ఆశయ సాధనకై పోరాడుదాం ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని పిలుపునిచ్చారు పాల్గొన్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు గుడాల రాంబాబు మరియు ఎస్ వి త్రినాథ్ మరియు డి గోపాల్ రావు వై కనకేశ్వరరావు మరియు టీ కామేశ్వరరావు మరియు మహిళా సమైక్య నాయకురాలు గుడాల జయ మరియు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

**విశాఖ కలెక్టరేట్ :** జిల్లా ప్రజా పరిషత్, విశాఖపట్నంలో స్వర్గీయ అల్లూరి

సీతారామరాజు జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ కె. రాజ్ కుమార్, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎ.పి.పి.ఆర్.యం.ఇ.ఎ. అధ్యక్షులు ఎస్. సత్తిబాబు, ఎ.పి.యన్.జి.ఓ. జాయింట్ సెక్రటరీ ఎ. మన్మోహన్ తదితరులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎ.పి.పి.ఆర్.యం.ఇ.ఎ. అధ్యక్షులు యస్. సత్తిబాబు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగాలు, పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ఆయన జీవితం యువతకు ఆదర్శప్రాయమని, దేశభక్తిని పెంపొందించేందుకు ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సిబ్బంది, పరిపాలనాధికారులు, పి.వి.వి.యన్. మూర్తి మరియు ఇతర అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**విశాఖపట్నం:** అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించింది. శుక్రవారం సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి సంస్థ డైరెక్టర్లు డి.చంద్రం, టి.వి.సూర్యప్రకాష్, టి.వనజ, సీజీఎంలు వి.విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, బి.రామచంద్ర ప్రసాద్, అచ్చి రవికుమార్, ఎస్.హరిబాబు, బి.అశోక్‌కుమార్, ఎల్ మహేంద్రనాద్, బి సులేఖరాణి, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**సర్కిల్ కార్యాలయంలో...** అల్లూరి సీతారామరాజు గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రానికి ఈపిడిసీఎల్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయంలో యస్ఈజి శ్యాంబాబు పూల మాలలు వేస్తూ నివాళులు అర్పించారు. బ్రిటీష్ సామ్రాజ్య వాదులను తరిమి కొట్టిన వీరుడు అల్లూరి సీతారామరాజు పాత్ర నేటి యువత కు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**భీమిలి :** స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అల్లూరి

సీతారామరాజు జయంతి వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ విష్ణుమూర్తి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చేశాడని గిరిజన్లో చైతన్యం తెచ్చి యువతకు స్ఫూర్తిగా నిలిచి దోపిడీని ప్రశ్నించి ఎదుర్కొనే సాహసాన్ని కల్పించారని ,యువత అల్లూరి సీతారామరాజు యొక్క ధైర్యాన్ని ప్రశ్నించే తత్వాన్ని, పేద ప్రజలకు నిరక్షరాస్యులకు అండగా నిలిచేటటువంటి గుణాన్ని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

తగరపువలస : దేశ భక్తుడు అల్లూరి అయితే ఆయనకు భక్తుడును నేను అంటూ అల్లూరి సీతారామరాజు పై తనకున్న అమితమైన అభిమానం చాటుకున్న అవంతి. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూల మాలలు వేసి మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆయన సతీమణి జ్ఞానేశ్వరి నివాళులు అర్పించి ఆయన త్యాగాన్ని స్మరణకు తెచ్చుకున్నారు. అనంతరం అవంతి మాట్లాడుతూ రవి అస్తమించని సామ్రాజ్యమైన బ్రిటిష్ వారిని హడలెత్తించిన విప్లవ వీరుడు మన్యందొర అల్లూరి సీతారామరాజు ని స్మరించుకోవడం చాలా సంతోషంగా ఉందని,దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో తన ప్రాణాలు అర్పించిన యోదుల్లో ఒకరైన అల్లూరి సీతారామరాజు మన భీమిలి ప్రాంతం పాండ్రంగి వాసి కావడం మన అందరి అదృష్టం అని,ఆనాడు అల్లూరి చూపిన విప్లవ పోరాట పటిమ స్ఫూర్తి ని నేటి వరుకూ ఎంతో మంది ఆయన మార్గంలో పయనించడం కొనియాడదగిన విషయం అని,అంతేకాక బ్రిటిష్ వారి పాలనలో అత్యంత హీన స్థితిలో జీవనం గడుపుతూ బ్రిటిష్ వారి దుర్మార్గాలకు దౌర్జన్యాలకు బలి అవుతూ దోపిడీకి గురి అవుతున్న మన్యం ప్రజలు విముక్తి పోరాడి మన్యం దొర గా పిలవబడినారని,ఆయనను ఆయన జయంతి లేదా వర్థంతి రోజు స్మరించుకోవడం కాదు ఆయన నింపిన విప్లవ పోరాట స్ఫూర్తి ని ప్రతీ రోజూ స్మరణకు తెచ్చుకొని ముందుకు సాగి దేశభక్తి ని పెంపొందించాలని అప్పుడే ఆయనకు మనము అందించే నిజమైన ఘన నివాళి అని మాట్లాడారు. ఈ జయంతి కార్యక్రమంలో అవంతి కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

**తగరపువలస :** రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి బ్రిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మహాయోధుడు అల్లూరి సీతారామరాజు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా భీమిలి జోన్ 3వ డివిజన్ ఆధ్వర్యంలో బీచ్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గంటా నూకరాజు, 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండలు సంయుక్తంగా హాజరై అల్లూరి నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ దేశ సంపదను దోచుకొని, భారతీయుల్ని బానిసలుగా చేయడమే కాకుండా అనేక విధాలుగా హింసకు దారితీసిన బ్రిటిష్ వారికి ముచ్చెమటలు పట్టించిన గొప్ప ఆదర్శమూర్తి అల్లూరి అని అన్నారు. అతి చిన్న వయస్సులోనే దేశభక్తిని నింపుకొని దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచితంగా పోరాడిన మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. మన విశాఖపట్నం జిల్లాలో పుట్టి పెరిగిన అల్లూరి ఏవిఎన్ కళాశాలలో విద్యాభ్యాసం చేశారని అన్నారు. అప్పటికే బ్రిటిష్ వాళ్ళు మన దేశాన్ని ఆక్రమించడం, భారతీయుల్ని బానిసలుగా చేసి హింసించడంతో ఎంతోమంది వీరులు తిరుగుబాటు చేయడంతో అల్లూరి కూడా విల్లుపట్టి యుద్ధరంగంలోకి దిగారని అన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థి అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర తెలుసుకోవాలని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చరకల రమణ, బోయవీధి గ్రామపెద్ద కాసరపు దుర్గారావు, కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, సంకురుభుక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, జలగడుగుల మురళి, పుక్కళ్ళ లక్ష్మి కుమారి, అర్ధపాకల గురునాథ్, రాజగిరి రమణ, పైడిపల్లి నర్సింగరావు, వియ్యపు పోతురాజు, నెక్కెళ్ళ వెంకటరావు, కందుల సుందర్ రావు, కొక్కిరి నూకరాజు, కర్రి శివ, అల్లిపిల్లి సతీష్, వియ్యపు నాయుడు, మహేష్, రేగాని శంకర్, కుప్పిల గురుమూర్తి, అప్పికొండ నర్సింగరావు, వాడమొదలు రాంబాబు, తెడ్డు వెంకటలక్ష్మి, వాడమొదలు తవుడయ్య, వాసుపల్లి వంశీ, దౌలపల్లి హరీష్, చింతకాయల అశోక్, కాసరపు దానయ్య, చింతపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

**ఆనందపురం :** మండలంలోని పందలపాకలో ఉన్న భారత్-టిబెట్ సరిహద్దు పోలీసు (ఐటీబీపి) 56వ బెటాలియన్ ప్రధాన కార్యాలయంలో శు

క్రవారం అల్లూరి సీతారామరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుడైన అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కమాండెంట్ హరిసింగ్, బెటాలియన్ అధికారులు, హిమవీర్ జవాన్లు, సహాయక సిబ్బంది మరియు తర్లువాడ, జగన్నాథపురం గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వేడుకలు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పుష్పమాలలు అర్పించి నివాళులర్పించడం ద్వారా ప్రారంభమయ్యాయి. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుంటూ జయంతిని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ హరిసింగ్ మాట్లాడుతూ 'అల్లూరి సీతారామరాజు గారి త్యాగం, సాహసం దేశ యువతకు ఆదర్శంగా నిలుస్తుంది. యువత ఆయన జీవితాన్ని అధ్యయనం చేసి దేశసేవ పట్ల నిబద్ధత కలిగించుకోవాలి,' అని తెలిపారు.

**పద్మనాభం :** మండలం పాండ్రంగి పంచాయతీలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు.

.ఉదయం 9 గంటలకు వైసీపీ భీమిలి సమన్వయకర్త చిన్న శీను మరియు మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం చిన్న శ్రీను మాట్లాడుతూ అల్లూరి త్యాగం ఈరోజు మనందరికీ స్వేచ్ఛ జీవితాన్ని ప్రసాదించిందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన బాటలోనే ప్రయాణించాలని తెలియజేశారు. రాష్ట్ర పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ప్రత్యేక అతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ హాజరైనారు. ముందుగా వీరు అల్లూరు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం అల్లూరు స్వగ్రహానికి వెళ్లి అల్లూరి అమ్మగారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభ వేదికపై వారు మాట్లాడుతూ అల్లూరి పుట్టిన ఈ పురిటి గడ్డ అయినటువంటి పాండ్రంగి ఎంతో పవిత్రమైన నేల అని భరతమాత ముద్దుబిడ్డకు జన్మనిచ్చిన స్థలమని గేరెల్లా యుద్ధ తంత్రంతో బాధిత పీడిత అణగారిన వర్గాలకు అమాయక గిరిజన తెగలకు ఆయన ఎంతో సేవ చేస్తూ మరో ప్రక్క స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారిపైన తిరుగుబాటు చేసి బ్రిటిష్ వారికి నిద్రలేకుండా చేశారని ఆయన అన్నారు. ఈ ప్రాంతాన్ని మండలాన్ని టూరిజం హబ్ గా మారుస్తామని అన్నారు. అనంతరం భరతమాత ఆలయానిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలోపంచకర్ల సందీప్ ,రూపకుల రవికుమార్ ,పర్యాటకశాఖ అధికారులు ,ఆర్డీవో సంగీత్ మాథుర్,ఎమ్మార్వో, ఎండిఓ, ఇతర శాఖ అధికారులు ,ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## జూలై 10న 4వ జోన్‌లో బహిరంగ వేలం నిర్వహణ

**విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 4వ జోన్ లో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, ఒక కళ్యాణ మండపం, ఒక మార్కెట్ , మెయిన్ ఆఫీ కాంటీన్ నకు జూలై 10వ తేది ఉ.గం.11.00 లకు బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగునని 4వ జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జీవిఎంసి 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలో గల డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము, జగదాంబ వాణిజ్య సముదాయము, పాత బస్‌స్టాండ్ దుకాణాములు, పద్మనగర్ వాణిజ్య సముదాయం, సూర్యబాగ్ వాణిజ్య సముదాయం, టి.ఎస్.ఆర్ వాణిజ్య సముదాయం, కనకలదిబ్బ వాణిజ్య సముదాయం, రెల్లివీధి వాణిజ్య సముదాయం, అంగడిదిబ్బ వాణిజ్య సముదాయంలోని మిగిలిన దుకాణాలకు మరియు జీవిఎంసి మెయిన్ ఆఫీస్ కాంటీన్, అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లివీధి రోడ్ సైడ్ ఫిష్ మార్కెట్లును 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు 10-07-2025 తేదీన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు 4వ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్లు తెలిపారు.

## 12 జులై నుండి ఆరంభమై 14 జులై 2025 వరకు అమెజాన్ డాట్ ఇన్‌లో ప్రైమ్ డే రాయితీలు

**విశాలాంధ్ర-విశాఖపట్నం :** అమెజాన్ డాట్ ఇన్ ప్రైమ్ డే యొక్క తమ తొమ్మిదవ ఎడిషన్ తో మళ్లీ వచ్చింది. ఇది 12 జులై నుండి ప్రారంభమై 14 జులై 2025 వరకు కొనసాగుతుంది. హార్లీ డేవిడ్ సన్, యురేకా, బాష్ మరియు ఇంకా ఎన్నో ప్రముఖ బ్రాండ్స్ నుండి హెరామ్, కిచెన్, అవుట్ డోర్ ఉత్పత్తుల్లో కొత్త విడుదలలతో మీ ఇంటిని తాజాగా అప్ గ్రేడ్ చేయండి. స్మార్ట్ హెరామ్ పరిష్కారాలు మరియు మోటార్ బైక్స్ నుండి ఫర్నిచర్ మరియు ఇంకా ఎన్నో వాటి వరకు, కస్టమర్లు ఐసిఐసిఐ మరియు ఎస్బిఐ బ్యాంక్ లావాదేవీల పై 10 శాతం తక్షణ డిస్కౌంట్ పొందవచ్చు.

**ప్రముఖ బ్రాండ్స్ నుండి మోటార్ బైక్స్ మరియు అవుట్ డోర్స్ లో కొత్త విడుదలలు అన్వేషించండి :** కాంబియో బై ఏవన్: మీరు నగరంలో వీధుల్లో తిరుగుతున్నా లేదా ట్రయల్ కోసం శిక్షణ తీసుకుంటున్నా, కాంబియో యొక్క అత్యంత పెర్ఫార్మెన్స్ ను చూపించే బైసికల్స్ మరియు గేర్ మన్నిక, ఖచ్చితత్వం మరియు స్టైల్ ను కలుపుతాయి. అన్ని వయస్సులకు చెందిన రైడర్స్ కోసం రూపొందించబడిన, కాంబియో ఇటన్ 26%ь% ఏం టిబి సైకిల్ సాఫీ, మరింత సాహసోపేతమైన రైడ్ ను వాగ్దానం చేస్తుంది. ప్రైమ్ డే సమయంలో అమెజాన్ డాట్ ఇన్ లో లభించే ఇది షిమానో ర్యాపిడ్ ఫైర్ షిఫ్టర్స్ ను కలిగి ఉంది, వేగవంతమైన, నిరంతరమైన గేర్ మార్పు మరియు ఇంకా ఎన్నో వాటితో ఇది లభిస్తోంది.

**ఈ ప్రముఖ ఫర్నిచర్ విడుదలలతో మీ లివింగ్ ప్రదేశాన్ని అప్ గ్రేడ్ చేయండి - డ్రోగో:** ఆధునిక జీవన శైలులకు అనుకూలమైన మీ ఇంటిని డ్రోగో యొక్క ప్రీమియం ఫర్నిచర్ కలక్షన్ తో మెరుగుపరచండి. డ్రాగో ఎర్గోనోమిక్ ఆఫీస్ చైర్ ( నలుపు) వంటి కొత్త విడుదలలతో, డ్రోగో సమకాలీన అందంతో పనికి ఉపయోగపడే డిజైన్ ను కలిగి ఉంది. ఈ ప్రైమ్ డే సమయంలో మీరు ఉండే ప్రతి మూల సౌకర్యం మరియు స్టైల్ తో మార్చండి.

**ఎనిగ్మాటిక్ ఉడ్ వర్క్స్:** ప్రైమ్ డే సమయంలో అమెజాన్ డాట్ ఇన్ లో ఇప్పుడు లభించే ఎనిగ్మాటిక్ ఉడ్ వర్క్స్ ప్రీమియం ఉడెన్ ఫర్నిచర్ కలక్షన్ తో స్టైల్ మరియు పనితనం యొక్క సరైన సమగ్రత అనుభవం పొందండి.

## రెనో 14 సిరీస్‌ను ప్రారంభించిన ఒప్పో ఇండియా

**విశాలాంధ్ర-విశాఖపట్నం :** ఒప్పో ఇండియా రెనో 14 సిరీస్‌ను ప్రారంభించింది. ప్రతి ఫీచర్‌లో పనితీరు, శక్తి మరియు ఖచ్చితత్వాన్ని కోరుకునే వినియోగదారులకు పూర్తి స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని అందిస్తుంది. రెనో14 మరియు రెనో 14 ప్రో తో, ఒప్పో వినియోగదారులు తమ జీవితాలను ఎలా సంగ్రహించాలో, సవరించాలో మరియు పంచుకోవాలో మారుస్తుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లు లాస్‌లెస్ 3.5 ఎక్స్ ఆప్టికల్ జూమ్ ప్లస్ 120 ఎక్స్ వరకు డిజిటల్ జూమ్, అధునాతన ఏఐ ఎడిటింగ్ సాధనాలు మరియు నీటి-నిరోధక మన్నికను ప్రతి జీవనశైలికి అనుగుణంగా శక్తివంతమైన ఆల్-రౌండర్‌గా అనుసంధానిస్తాయి. అదే సమయంలో, రెనో 14 సిరీస్ దాని విభాగంలో అత్యధిక సంఖ్యలో ఏ ఐ ఇమేజింగ్ మరియు ఉత్పాదకత లక్షణాలను ప్యాక్ చేయడం ద్వారా సరిహద్దులను దాటుతుంది - ఇది %=వఅశీ%14 సిరీస్‌ను డబ్బుకు నిజమైన విలువగా చేస్తుంది. వినియోగదారులు మొదటి అమ్మకాల కాలంలో రూ. 34,200 నుండి ప్రారంభమయ్యే రెనో 14 సిరీస్‌ను నికర ప్రభావవంతమైన ధరగా పొందవచ్చు.

## ఆగస్టులో సిటీ ఆఫ్ డ్రీమ్స్ శ్రీలంక గ్రాండ్ ఓపెనింగ్

**విశాలాంధ్ర-విశాఖపట్నం :** ఆగస్టు 2వ తేదీన శ్రీలంకలో జరిగే సిటీ ఆఫ్ డ్రీమ్స్ శ్రీలంక ప్రారంభోత్సవానికి ప్రత్యేక అతిథిగా కింగ్ షారూఖ్ ఖాన్ హాజరుకానున్నట్టు కార్యక్రమా నిర్వాహకులు తెలిపారు. "కింగ్ ఖాన్"గా ప్రసిద్ధి చెందిన సూపర్ స్టార్ షారూఖ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు శ్రీలంక వస్తున్నారన్నారు. జాన్ కీల్స్ హెరాల్డింగ్స్ మెల్కో రిసార్ట్స్ & ఎంటర్‌టైన్‌మెంట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేయబడిన దక్షిణాసియాలో మొట్టమొదటి లగ్జరీ ఇంటిగ్రేటెడ్ రిసార్ట్ ను ఆయన ప్రారంభిస్తారన్నారు. 2025లో ఈ ప్రాంతంలో అత్యంత ఆకర్షణీయమైన కార్యక్రమంగా చెప్పబడే సిటీ ఆఫ్ డ్రీమ్స్ శ్రీలంక యొక్క గ్రాండ్ ఓపెనింగ్, రిసార్ట్ యొక్క "లెట్స్ గో, లెట్ గో" ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించిందని చెప్పారు. విలాసవంతమైన మరియు వినోదం యొక్క కొత్త శకానికి ఇది సంకేతం. విభిన్న వంటకాలు, అద్భుతమైన ప్రయాణాలు, చూడగానే ఆకట్టుకునే హెరాటల్ గదులు, ఉత్తేజాన్ని అందించే వెల్నెస్ రిట్రీట్‌లు, లగ్జరీ రిటైల్ అనుభవాలు, దేశంలో అతిపెద్ద అత్యంత అధునాతన సమావేశ మరియు ఈవెంట్ స్థలాలలో నిరంతరం ఉత్సాహంగా ఉంటాయని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రిసార్ట్‌లో ప్రపంచ స్థాయి క్యాసినో కూడా అందుబాటులో ఉంటుందని, దీనిని మెల్కో రిసార్ట్స్ & ఎంటర్‌టైన్‌మెంట్ నిర్వహిస్తుందన్నారు. ఇది కొలంబో యొక్క డైనమిక్ హాస్పిటాలిటీ ల్యాండ్‌స్కేప్‌కు జోడిస్తూ మెల్కో యొక్క లగ్జరీ హెరాటల్ బ్రాండ్ నువా ప్రవేశాన్ని కూడా సూచిస్తుందన్నారు. కొలంబో నడిబొడ్డున ఉన్న ఒక ప్రముఖ గమ్యస్థానం 01 జస్టిస్ అక్బర్ మావత. సిటీ ఆఫ్ డ్రీమ్స్ శ్రీలంక 4.5 మిలియన్ చదరపు అడుగుల నిర్మాణ అద్భుతం అని, దీనిని అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన ఆర్కిటెక్ట్ సెసిల్ బాల్మండ్ రూపొందించారన్నారు. ఈ రిసార్ట్ టైంలెస్ డిజైన్, ప్రపంచ స్థాయి సేవ మరియు ఆధునిక ఆనందాన్ని కలిపి సాటిలేని ఆతిథ్యం మరియు వినోద అనుభవాన్ని అందిస్తుందన్నారు.

## ప్రైమ్ డే 2025 డీల్స్ ప్రకటించిన అమేజాన్ ఇండియా

**విశాలాంధ్ర-విశాఖపట్నం :**అమేజాన్ ఇండియా అత్యంతగా అంచనా వేసిన ప్రైమ్ డే 2025 డీల్స్ ను ప్రత్యేకించి ప్రైమ్ సభ్యుల కోసం ఈ రోజు ప్రకటించింది. జులై 12న ఉదయం 12:00 నుండి జులై 14 రాత్రి 11:59 వరకు ప్రత్యేకించి ప్రైమ్ సభ్యుల కోసం ఇది అందుబాటులో ఉంటుంది. నిరంతరంగా 72 గంటలు కొనుగోలు చేయడానికి, సాటిలేని డీల్స్, బ్లాక్ బస్టర్ వినోదం కోసం షాపర్స్ ఎదురు చూడవచ్చు. మీరు మీ టెక్నాలజీని మెరుగుపరచడానికి, ఇల్లు లేదా వార్డ్ రోబ్ ను పునరుత్తేజం చేయడానికి ఎదురుచూస్తుంటే, ప్రైమ్ డే స్మార్ట్ ఫోన్లు, వినియోగదారు ఎలక్ట్రానిక్స్, టీవీలు, ఉపకరణాలు, అమేజాన్ డివైజ్ లు, ఫ్యాషన్ మరియు బ్యూటీ, హెరామ్ మరియు కిచెన్, ఫర్నిచర్, రోజువారీ అవసరాలు మరియు ఇంకా ఎన్నో వాటితో సహా శ్రేణుల్లో అద్భుతమైన ఆదాలు తెచ్చింది. కొనుగోలు చేయడానికి, నిమగ్నమవడానికి మరియు ప్రత్యేకించి ప్రైమ్ సభ్యుల కోసం రూపొందించిన ఆఫర్లతో ప్రైమ్ సభ్యత్వం నుండి అత్యధిక ప్రయోజనాలు పొందడానికి ఇది పరిపూర్ణమైన సమయం. ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ %ం% డెబిట్ కార్డ్స్, ఎస్బిఐ క్రెడిట్ కార్డ్స్, ఎస్బిఐ క్రెడిట్ కార్డ్స్ మరియు ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్స్ మరియు ఎస్బిఐ క్రెడిట్ కార్డ్స్ పై ఈ అమ్మాయి లావాదేవీల ను ఉపయోగిస్తూ చేసిన చెల్లింపుల పై కస్టమర్లు భారీగా 10 శాతం ఆదా చేయవచ్చు.

**స్మార్ట్ ఫోన్స్ మరియు యాక్సెసరీస్ :** ప్రముఖ స్మార్ట్ ఫోన్స్ బ్రాండ్స్ లో ప్రైమ్ డే ప్రీమియర్స్ కొత్త విడుదలలు నిర్వహిస్తాయి. కొత్త ఫీచర్లు మరియు ఆకర్షణీయమైన రంగుల రకాలను అందించే మొబైల్ టెక్నాలజీలో కస్టమర్లు సరికొత్త విడుదలల్ని పొందవచ్చు అని అమెజాన్ ఇండియా ప్రతినిధి వెల్లడించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగా శిక్షణ శిబిరం

విశాలాంధ్ర-భీమిలి : స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత ప్రభుత్వం కేంద్ర యువజన క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ విశాఖపట్నం, సంశ్రయ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన యోగా ప్రచారంలో భాగంగా ఒకరోజు యోగా శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్స్ విష్ణుమూర్తి మాట్లాడుతూ యోగాను యువత దైనందిక జీవితంలో ఒక భాగం చేసుకోవాలని ఆయన సూచించారు. సంశ్రయ ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ లీలా ప్రసాద్ గ మాట్లాడుతూ యువత క్రీడలు మరియు యోగా ద్వారా ఒక మంచి జీవన విధానాన్ని కొనసాగిస్తూ ఆరోగ్యకరమైనటువంటి భారతదేశాన్ని నిర్మిస్తారని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్, అధ్యాపక బృందం బోధనేతర సిబ్బంది ,విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్లూరి స్ఫూర్తితో జూలై 9 సమ్మెను జయప్రదం చెయ్యండి

విశాలాంధ్ర-మధురవాద : అల్లూరి సీతారామరాజు విప్లవ స్ఫూర్తితో జులై 9న నిర్వహించే సమ్మెను జప్రదం చెయ్యాలని సిఐటీయు మద్దిలపాలెం జోన్ అధ్యక్షులు డి అప్పలరాజు కోరారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా 7వ వార్డు ఏయస్. ఆర్ కోలనీ గల అల్లూరు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ,రాష్ట్రంలో టీడీపీ, కూటమి ప్రభుత్వం మళ్ళీ కార్మికులను బానిసలుగా మార్చే విధంగా చట్టాలు మారుస్తున్నారని,వారి విధానాలకు వ్యతిరేకంగా జూలై 9 న జరిగే సార్వత్రిక సమ్మె ను అల్లూరి స్ఫూర్తితో జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యు పీ హెచ్ మెడికల్ ఆఫీసర్ మానస, సిఐటీయు నాయకులు ఎస్ రామప్పాడు,పీ రమేష్,ఎం కనకరత్నం,కే లక్ష్మి, పీ వరలక్ష్మి, ఎం పార్వతి,బి నరసింగరావు, తదితరులు పాల్గొ

## వేపగుంట భూసమస్యపై రైతులతో ఎమ్మెల్యే పంచకర్ల సమీక్ష

విశాలాంధ్ర-పెందుర్తి : సుదీర్ఘకాలంగా అపరిష్కృతకంగా మిగిలిపోయిన జీవీఎంసీ 94వ వార్డు వేపగుంట ఉడా భూ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శుక్రవారం రైతులతో సమీక్షించారు. సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో వేపగుంట రైతులు ఎమ్మెల్యేను కలిసి గ్రామంలోని 144 ఎకరాల వి.ఎం.ఆర్.డి.ఏ స్థల వివాదాన్ని పరిష్కరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఉడా భూసమస్య పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని రైతులపై ఎటువంటి కేసులు లేకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 94 వ వార్డు కార్పొరేటర్ బల్లా శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు పిన్నింటి పార్వతి, గంటల దివాకర్, సేనాతి దేముడు, సలాపు రమణ, గనిశెట్టి సూరిబాబు, సేశెట్టి అప్పారావు, గంట్ల దేముడు, తనకాల శ్రీనివాసరావు తదితర గ్రామ పెద్దలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 97వ వార్డులో జిమ్‌లు నిర్మాణాలకు కార్పొరేటర్ సేనాపతి శంకుస్థాపన

విశాలాంధ్ర-పెందుర్తి : జీవీఎంసీ 97వ వార్డు చిన్నముషిడివాడ పరిధిలోగల, శ్రమ శక్తి నగర్, ఘంటసాల పార్క్, ఏకలవ్యకాలనీలో జీవీఎంసీ నిధులు 18 లక్షలతో ఏర్పాటు చేయనున్న జిమ్ లు నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ సేనాపతి వసంత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సేనాపతి శంకర్రావు శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వార్డు పరిధిలోని అన్ని ప్రాంతాలను సుందరీకరణ చేయడం, యువతకు ఉపయోగపడే జిమ్ లు ఏర్పాటు చేయడం, రోడ్లు కాలువలు నిర్మించడం వంటి కార్యక్రమాలు తన ప్రథమ ప్రాధాన్యాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, శంకర్ ప్రసాద్, మూర్తి ,చిన్నాజీ, రాము, దసరా, కూటమి నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## వైద్య రంగంలో మత్తు డాక్టర్ల పాత్ర కీలకం....

విశాలాంధ్ర-పీఎం పాలెం : వైద్యరంగంలో మత్తు డాక్టర్ల పాత్ర చాలా కీలకమని ఆ దిశగా నూతన ఆవిష్కరణలతో ఎనస్తిషియా వైద్యులు పనిచేయాలని పలువురు వైద్య రంగా నిపుణులు వెల్లడించారు. క్రికెట్ స్టేడియం పక్కన ఉన్న వైజాగ్ కన్వెన్షన్ హాల్ లో దక్షిణాది రాష్ట్రాల మత్తు డాక్టర్ల మహాసభ శుక్రవారం జరిగింది. హాల్ ఏ, హాల్ బి లో 1000 మందికి పైగా ఎనస్తీషియా వైద్యులు హాజరయ్యారు. వివిధ అంశాల మీద ఫ్యాకల్టీ మెంబెర్స్ ప్రసంగించారు. వైద్యరంగంలో మత్తు డాక్టర్ల ప్రాముఖ్యతను తెలియజేశారు. డాక్టర్ ఎస్ ఎస్ సి చక్రరావు, డాక్టర్ కామేశ్వరరావు, డాక్టర్ కుచేలాబాబు, డాక్టర్ భీమేశ్వర్, డాక్టర్ సూరిశెట్టి, డాక్టర్ మదన్‌ల తోపాటు అకడమిక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఉప్పులేటి తారకప్రసాద్, దుర్గాప్రసాద్ చైర్ పర్సన్స్ హాజరయ్యారు.

## గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే తినుబండారాలు తినవద్దు

- ఐతమ్ కళాశాల ఈగల్ టీం కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ శాంతికుమార్

విశాలాంధ్ర-టెక్కలి: గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే తినుబండారాలు తినవద్దని ఐతమ్ కళాశాల ఈగళ్ టీం కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్ శాంతికుమార్ అన్నారు. మండలంలోని స్థానిక చాకిపల్లి బడి పిల్లలకు ఐతమ్ కళాశాల కాలేజీ ఈగళ్ టీం ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చే చాక్లెట్లు, బిస్కెట్లు ఇతర తినుబండారాలలో మత్తు పదార్థాలు కలిపి పిల్లలకు వశపరచుకుంటారని, అటువంటి పదార్థాలుకు దూరంగా ఉండాలని తెలిపారు. అనంతరం మత్తు పదార్థాల వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ లక్ష్మణరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను అభినందించిన కార్మిక నేత వామనరావు

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా పి.వి.ఎన్. మాధవ్ ని నియమించడం విశాఖనగరానికే కాక, యావత్ బి.సి. వర్గానికి ఇచ్చిన గుర్తింపుగా భావిస్తున్నామనీ, " శ్రమశక్తి అవార్డు గ్రహీత" సీనియర్ కార్మిక నాయకులు వి.వి.వామన రావు అన్నారు. శుక్రవారం మాధవ్ ను పుష్పగుచ్ఛంతో అభినందించారు. రాష్ట్రంలో బిజెపి పునర్నిర్మాణానికి మాధవ్ ఎనలేని కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ అగ్రకులాల పార్టీ అనే ముద్ర నుండి సమాజంలో అత్యధిక శాతం వున్న బీ.సీ.ల పార్టీ గా కూడా గుర్తింపు పొందుతున్నదనీ, సాక్షాత్ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెనుకబడిన తరగతుల నుండి వచ్చిన వ్యక్తి కావడం, వారి క్యాబినెట్లో ఎక్కువ మంది బీ.సీ.లు కావడం, భారతీయ జనతా పార్టీ పరిపాలిస్తున్న రాష్ట్రాలలో అధిక శాతం ముఖ్యమంత్రులు బీ సీ లుగా ఉండడం, మన ప్రక్కనే ఉన్న తెలంగాణలోబీ.సీ.ని ముఖ్యమంత్రిని చేస్తామనిప్రకటించడం మొదలగునవి గమనిస్తే బీసీలకు భారతీయ జనతా పార్టీ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చుచున్నదిగా తెలుస్తున్నదన్నారు. ఇందులో భాగంగా విద్యావంతులు యువకులు అయిన పి.వి.ఎన్. మాధవ్‌కి రాష్ట్ర అధ్యక్షబాధ్యతలు ఇవ్వడం వలన ఆంధ్ర రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ఇంకా బాగా పురోగతి చెందే అవకాశం ఎక్కువగా ఉన్నది. ఈ సందర్భంగా కార్మిక వర్గం తరపున పి.వి.ఎన్. మాధవ్ కి శుభాకాంక్షలు తెలియచేస్తూ ఆయన ప్రజల సమస్యలతో పాటు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలపై కూడా దృష్టి సారించి, సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఈ వర్గాల యొక్క మన్ననలను కూడా పొందగలరని ఆశిస్తున్నాం అన్నారు.

## జీ తెలుగు సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి' జులై 7న ప్రారంభం

**సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు!**

విశాలాంధ్ర-విశాఖపట్నం : ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టుతో సాగే సీరియళ్లను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్ను అందించేందుకు సిద్ధమైంది. ఆకట్టుకునే కథ, కథనం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు అందిస్తున్న సరికొత్త ధారావాహిక 'ఆటో విజయశాంతి'. కుటుంబ బాధ్యతలు, ప్రేమ, త్యాగం వంటి భావోద్వేగాలతో అల్లుకున్న కథతో రూపొందుతున్న 'ఆటో విజయశాంతి' జులై 7న ప్రారంభం, సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు, మీ జీ తెలుగులో!

ఆటో విజయశాంతి సీరియల్ కథ కుటుంబ బాధ్యతలు, బంధాల చుట్టూ అల్లుకున్న కథతో రూపొందుతోంది. చెల్లెళ్లను ప్రేమగా పెంచుకునే రజినీకాంత్(అలీ రెజా) ఓ ప్రమాదంలో చనిపోవడంతో కథ మొదలవుతుంది. అన్న బాధ్యతలను నెరవేర్చేందుకు ఆటో డ్రైవర్గా మారుతుంది విజయశాంతి(వర్షిణి). అన్న చావుకి కారణమైన వాళ్లపై పగ సాధించాలను కుంటుంది దుర్గ(సాండ్ర). అనుకోకుండా విజయశాంతి జీవితంలోకి వస్తాడు చిరంజీవి(స్వామి). తల్లిని కోల్పోయి, తండ్రి ప్రేమకు నోచుకోని చిరంజీవి, విజయశాంతి మనసు ఎలా గెలుస్తాడు? తన అన్న చావుకి ప్రతీకారం తీర్చుకునేందుకు దుర్గ ఏం చేయబోతోంది? అనే విషయాలు తెలుసుకోవాలంటే సోమవారం నుంచి శుక్రవారం వరకు రాత్రి 9:30 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే ఆటో విజయశాంతి సీరియల్ని తప్పకుండా చూడండి!

కుటుంబ నేపథ్యంలో రూపొందుతున్న ఈ ధారావాహికలో స్వామి, వర్షిణి ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, అలీ రెజా, సాండ్ర, సంధ్య, రాజేష్, నిహాల్, మహర్షి రాఘవ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న ఆటో విజయశాంతి సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు రెట్టింపు వినోదం అందించేందుకు సిద్ధమైంది. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఆటో విజయశాంతి సీరియల్ మీరూ తప్పక చూడండి!

## అఖిల భారత జాతీయ సమ్మె జయప్రదం చేయాలంటూ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-తగరపువలస : భీమిలి సిఐటియు జోన్ కమిటీ ఆధ్వర్యంలో జులై 9వ తేదీన జరగబోయే పారిశ్రామిక అఖిల భారత జాతీయ సమ్మె జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సిఐటియు ఆఫీస్ దగ్గర ప్రారంభమై భీమిలి రోడ్డు గొల్ల వీధి మీదగా బైపాస్ రోడ్డ ఆటో స్టాండ్ వద్ద అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా పూలమాలు వేసి ర్యాలీ తగరపువలస మెయిన్ రోడ్డు రాములమ్మ థియేటర్ మీదుగా బైపాస్ రోడ్డు నుంచి దివిస్ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చి రిటర్న్ జూట్ మిల్ల మీదగా గల్లి రోడ్డు నుండి భీమిలి చేరుకొని భీమిలి నుంచి తగరపువలస సిఐటియు ఆఫీస్ వద్దకు చేరింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ తొమ్మిదో తేదీన జరగబోయే సమ్మె రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరగబోయే సమ్మె ని ప్రతి ఒక్కరు సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు పరం చేయకూడదని కనీస వేతనాలు 26,000 చెల్లించాలని కార్మికులను నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని రైతులక గిట్టుబాటు ధరలు కల్పించాలని స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేయొద్దని ఆయన అన్నారు. జోన్ కార్యదర్శి ఎస్ అప్పలనాయుడు మాట్లాడుతూ తొమ్మిదో తేదీన జరగబోయే సమ్మె కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి కార్మికు వర్గం సంగతి ఏంటో తెలుస్తుందని కార్మికులను నష్టం చేసే ఆలోచన ఈ సమ్మెతోనైనా మానుకుంటారని కనీస 26,000వేతనాలు అమలు చేయాలని సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ఉన్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేయడం లేదని కార్మిక చట్టాలు ఎక్కడ అమలు జరగడంలేదని పని గంటలు పెంచి కార్మికులను నడ్డి విరుస్తున్నారని ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని,స్కీం వర్కర్లందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,ఈఎస్ఐ పిఎఫ్ గ్రా ద్యూటీ పని భద్రత లాంటి చట్టాలు తీసుకువచ్చి కార్మికుల హక్కులు కాపాడాలని ఈ సమ్మెతో నైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నేలత్ రాము మండల కార్యదర్శి గొరిసి శ్రీను పల్లా పెంట్రాజు నమ్మ నాయుడు ఈశ్వరరావు రేసు చెన్నారావు గురప్ప జోన్ సహాయ కార్యదర్శి రవ్వ నర్సింగరావు తదితర ముఠా ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.

## సమస్యాత్మక గ్రామాల నుంచే రీ సర్వే ప్రారంభించండి

- గూడు లేని పేదలకు ఇల్లు కట్టేందుకు స్థలాలు సేకరించండి.
- మంత్రి అచ్చెన్నాయుడు.

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: గతంలో భూ సర్వే నిర్వహించిన నేపథ్యంలో ఇంకా అనేక లోపాలు ఉండడంతో పాటు, గత సర్వే కూడా లోపభూయిష్టంగా ఉందని, ఇప్పుడు సమస్య ఆత్మక గ్రామాల్లో ముందుగా రీ సర్వే ప్రారంభించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఇందిరా అచ్చనాయుడు నాయుడు అన్నారు. శుక్రవారం నిమ్మడలో తన క్యాంపు కార్యాలయంలో కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పరంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాల సేవలు అందించాలని సూచించారు. ప్రజలు పదేపదే కార్యాలయం చుట్టూ తిరగకుండా ఎప్పటి సమస్య అప్పుడు పరిష్కరించాలని తెలిపారు. అలాగే గ్రామాల్లో పేదలకు ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు ఖాళీ స్థలాలు పరిశీలించి సిద్ధం చేయాలని తెలిపారు. ఇంకా పాలనా విధంగా ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు లేకుండా అందరికీ సమన్యాయం చేస్తూ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. మీకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా నేను అందుబాటులో ఉంటానని, గత ఐదేళ్లలో భ్రష్టు పట్టిక పోయిన వ్యవస్థలను గాడిలో పెట్టి మళ్లీ అన్ని విధాల పూర్వ వైభవం తీసుకురావడానికి అధికారులు అంత సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, రెండు మండలాల తాసిల్దార్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## పాండ్రంగి గ్రామంలో ఘనంగా అల్లూరి సీతారామరాజు వేడుకలు

విశాలాంధ్ర-పద్మనాభం : పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 128వ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. .ఉదయం 9 గంటలకు వైసీపీ భీమిలి సమన్వయకర్త చిన్న శీను మరియు మండలంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం చిన్న శ్రీను మాట్లాడుతూ అల్లూరి త్యాగం ఈరోజు మనందరికీ స్వేచ్ఛ జీవితాన్ని ప్రసాదించిందని అన్నారు . ప్రతి ఒక్కరూ ఆయన బాటలోనే ప్రయాణించాలని తెలియజేశారు .రాష్ట్ర పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ,ప్రత్యేక అతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ హాజరైనారు .ముందుగా వీరు అల్లూరు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం అల్లూరు స్వగ్రహానికి వెళ్లి అల్లూరి అమ్మగారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభ వేదికపై వారు మాట్లాడుతూ అల్లూరి పుట్టిన ఈ పురిటి గడ్డ అయినటువంటి పాండ్రంగి ఎంతో పవిత్రమైన నేల అని భరతమాత ముద్దుబిడ్డ కు జన్మనిచ్చిన స్థలమని గేరెల్లా యుద్ధ తంత్రంతో బాధిత పీడిత అణగారిన వర్గాలకు అమాయక గిరిజన తెగలకు ఆయన ఎంతో సేవ చేస్తూ మరో ప్రక్క స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారిపైన తిరుగుబాటు చేసి బ్రిటిష్ వారికి నిద్రలేకుండా చేశారని ఆయన అన్నారు .ఈ ప్రాంతాన్ని మండలాన్ని టూరిజం హబ్‌గా మారుస్తామని అన్నారు. అనంతరం భరతమాత ఆలయానిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచకర్ల సందీప్, రూపకుల రవికుమార్, పర్యాటకశాఖ అధికారులు ,ఆర్డీవో సంగీత్ మాథుర్,ఎమ్మార్వో, ఎండిఓ, ఇతర శాఖ అధికారులు ,ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## నగర ట్రాఫిక్ నియంత్రణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిర్వహణ అవసరం

-జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : విశాఖ నగర పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిర్వహణ చాలా అవసరమని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన చాంబర్లో ట్రాఫిక్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రామరాజు, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖపట్నం నగర పరిధిలో ట్రాఫిక్ ను సమర్థవంతంగా నిర్వహించుటకు గాను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత రోడ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ను అమలుపరుచుటకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని కమిషనర్ అన్నారు. అందుకుగాను దేశంలోని ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలను ఆహ్వానించడం జరిగినదని, నోయిడా నుండి META-FUSION, నెక్, బెంగళూరు నుండి DATA CORP, ముంబై నుండి CMS కంప్యూటర్స్, హైదరాబాద్ నుండి Brihaspati Technologies మొదలగు కంపెనీలు ముందుకు వచ్చి విశాఖపట్నం నగరంలో పైలట్ ప్రాజెక్టు లను చేపట్టాయని,ఈ కంపెనీలు ఈరోజు విశాఖపట్నం కలెక్టరేట్లో గౌరవ విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీ ఎం భరత్ గారు,విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎమ్ ఎన్.హరేంధిర ప్రసాద్, విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాక్చి , తనకు వారి వారి ప్రజెంటేషన్ లను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ట్రాఫిక్ వ్యవస్థ ద్వారా వాహనాలు అతివేగంగా నడపడం పరిమితికి మించి వేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, రెడ్ సిగ్నల్ ను ధిక్కరించి ప్రయాణం చేయడం, రాంగ్ పార్కింగ్, వ్యతిరేక మార్గాల్లో ప్రయాణించడం వంటి ట్రాఫిక్ ఉల్లంఘనలను కనిపెట్టి ఆటోమేటిక్గా ట్రాఫిక్ చలానా జారీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ముఖాదారిత గుర్తింపు(Facial Recognition) అనే కొత్త సాంకేతికతను నగరంలో ప్రవేశ పెట్టడం జరుగుతుందని,ఈ సాంకేతికత ఆధారంగా నేరచరిత్ర గల వ్యక్తులను, అనుమానిత వ్యక్తులను రియల్ టైమ్ లో నగరంలో సంచరించినప్పుడు గుర్తించి కమాండ్ కంట్రోల్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారాన్ని చేరవేయడం జరుగుతుందన్నారు .అలాగే నగరంలో ట్రాఫిక్ జంక్షన్ లలో సిగ్నల్ వ్యవస్థలోsynchronisationను తీసుకువచ్చి ట్రాఫిక్ జామ్ సమస్యను తగ్గించడం జరుగుతుందని, ట్రాఫిక్ రద్దీని బట్టి కూడా ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ పనిచేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,మొత్తంగా విశాఖపట్నం ట్రాఫిక్ సిస్టమ్ ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా సరికొత్తగా నవీకరించడం జరుగుతుందన్నారు. విశాఖపట్నం ప్రజలకు ట్రాఫిక్ పరంగా ఇబ్బందులు తొలగించడం కోసం ఈ నూతన ఆవిష్కరణను తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ రామరాజు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ సభ పార్లమెంటు కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్

**హర్యానాలో జరిగిన వర్క్‌షాప్ లో జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన నగర మేయర్**

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం : రాజ్యాంగ ప్రజాస్వామ్యాన్ని మరియు దేశ నిర్మాణంలో పట్టణ స్థానిక సంస్థల పాత్ర పై నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లోక్ సభ పార్లమెంటు కార్యక్రమంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పాల్గొని జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలను సభలో వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ హర్యానా లో జరిగిన రెండవ రోజు కార్యక్రమంలో గవర్నర్ బండారు దత్తాత్రేయ ,డిప్యూటీ స్పీకర్ కృష్ణ లాల్ మిడ్డా ,రాజ్యసభ ఉపాధ్యక్షులు హరి వంశ,కేంద్ర పట్టణ గృహ శాఖామాత్యులు మనోహర్ లాల్,హర్యానా శాసనసభ స్పీకర్ హర్విందర్ కళ్యాణ్,రాజ్యసభ సెక్రటరీ జనరల్ ప్రమోద్ చంద్ర మోడీ పాల్గొన్న కార్యక్రమంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాల కు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరించడం జరిగిందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ పాలన, రాజ్యాంగ ఆదేశాన్ని నెరవేర్చడంలో దాని ప్రభావాన్ని మెరుగుపరచడం , అనేక కీలక రంగాలను బలోపేతం చేసి సంబంధిత బాధ్యతలను స్పష్టం చేయడం, ఆర్థిక నిర్వహణను మెరుగుపరచడం, పౌరుల భాగస్వామ్యాన్ని పెంచడం , పారదర్శకత, జవాబుదారీతనాన్ని నిర్ధా రించడం అలాగే చట్టపరమైన మరియు సంస్థాగత చట్టాన్ని బలోపేతం చేయడం లో వివిధ స్థాయిల ప్రభుత్వాల (రాష్ట్ర మరియు స్థానిక) మధ్య విధులను స్పష్టంగా గుర్తించడం, స్థానిక అవసరాలను సమర్థవంతంగా తీర్చడానికి మునిసిపాలిటీ లకు ఎక్కువ స్వయంప్రతిపత్తి పై నిర్ణయం తీసుకోవడం, ఆర్థిక నిర్వహణను మెరుగుపరచడం,ఆదాయ వనరుల వైవిధ్యం,ఆర్థిక అధికారాలను బలోపేతం చేయడం, రాష్ట్ర ఆర్థిక కమిషన్లు , ఆర్థిక వికేంద్రీకరణ ద్వారా ఆర్థిక అధికారాలకు సంబంధించి అలాగే పౌరుల భాగస్వామ్యం, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం వంటి విషయాల పై జరిగిన కార్యక్రమంలో జీవీఎంసీ తరఫున మేయర్ చర్చలలో పాల్గొన్నారు. అనంతరం పార్లమెంట్ భవనం సందర్శించి గౌరవ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా స్పీకర్, ఉప సభాపతి సమక్షంలో పార్లమెంట్ భవనములో జరిగిన చర్చా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్యదర్శి బి.వి.రమణ,యు ఎన్ డి పి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాస రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

## మధురవాడలో 50 అంతస్తుల అపార్ట్మెంట్లు

- మూడు చోట్ల ఎంఐజీ అపార్ట్మెంట్లు
- వీఎంఆర్డీఏ నిర్ణయం

విశాలాంధ్ర-విశాఖ : మధురవాడలో 50 అంతస్తుల అపార్ట్మెంట్లను నిర్మించాలని వీఎంఆర్డీఏ బోర్డు సమావేశంలో తీర్మానించారు. చైర్మన్ ప్రణవ్ గోపాల్ అధ్యక్షతన శుక్రవారం బోర్డు సమావేశం జరిగింది. మధురవాడ సర్వే నెంబర్ 331 /1 లోని 4.07 ఎకరాల్లో 3 బెడ్ రూమ్, 4 బెడ్ రూమ్, 4 బెడ్ రూమ్ డూప్లెక్స్ ఫ్లాట్లతో ఆరు టవర్లను నిర్మించనున్నారు. ఇందులో క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, పూల్ డెక్, పిల్లల ఆటల ప్రాంగణం, సైకిల్ ట్రాక్, జాగింగ్ ట్రాక్ తదితర అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తారు. జాయింట్ వెంచర్ లేదా పీపీపీ పద్ధతిలో ఐకానిక్ రెసిడెన్షియల్ అపార్ట్మెంట్లను నిర్మించనున్నారు. మిథిలాపురి వుడా కాలనీ, మారికవలస, వేపగుంటల్లో మధ్యతరగతి కుటుంబాలకు 2 బెడ్ రూమ్, 2.5 బెడ్ రూమ్, 3 బెడ్ రూమ్ బహుళ అంతస్తుల అపార్ట్మెంట్లు నిర్మించాలని నిర్ణయించారు. వీటిని కూడా పీపీపీ పద్ధతిలో నిర్మిస్తారు. అనకాపల్లి జిల్లా కొత్తూరు గ్రామం సర్వే నెంబరు 608/1పి లోని 5.68 ఎకరాల్లో రూ.5.35 కోట్ల వ్యయంతో పార్కు నిర్మించాలని నిర్ణయించారు. ఇందులో పిల్లల కోసం ఆట స్థలం, యోగా ప్రాంగణం, యాంఫీ థియేటర్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, టెన్నిస్, ఫుట్ బాల్, స్కేటింగ్ రింక్ లను ఏర్పాటు చేస్తారు. జీవీఎంసీతో కలిసి వేపగుంట నుండి పెనగాడి వరకూ 60 అడుగుల కు రహదారిని నిర్మిస్తారు మొదటి విడతలో రూ.14.80 కోట్లతో నాలుగు కిలోమీటర్లు నిర్మిస్తారు. రెండో దశలో మూడు కిలోమీటర్ల రహదారిని జీవీఎంసీ నిర్మించేందుకు నిర్ణయించారు. బీచ్ రోడ్డులోని వీఎంఆర్డీఏ పార్కులో రెండున్నరకోట్లతో స్కేటింగ్ రింక్ పక్కనే స్కేట్ బోర్డ్ పార్క్ నిర్మిస్తారు. విశాఖలో జరగనున్న 63వ జాతీయ పోటీల సమయానికి దీన్ని అందుబాటులోకి తెస్తారు. బోర్డు సమావేశంలో పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్ పాల్గొన్నారు.